తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, సెప్టెంబర్ 23, 2025 | సంపుటి-1 సంచిక-282 పేజీలు- 14
The Largest Readers Local Digital Daily



# దారులు మూసేసి దూరాన్ని పెంచేసి!

## సోలార్ కంపెనీల మాయాజాలం

- గ్రామ నక్షబాటలు కనుమరుగు
- కంచెలతో అనుసంధాన దారులను మూసేసిన వైనం
- గ్రామాల మధ్య దూరాన్ని పెంచిన అక్రమార్కులు
- అధికారులకు తెలిసినా చర్యలు శూన్యం
- పానాది బాటలను పునరుద్ధరించాలని గ్రామస్థుల డిమాండ్

వివరాలు 3లో

టేక్మాల్ మండలంలో సోలార్ నిర్మాణంలో ఆయా గ్రామాల మధ్య ఉన్న నక్ష బాటలను, సరిహద్దు దారులను సైతం మూసేసి గ్రామాల మధ్య దూరాన్ని పెంచి ఇబ్బందులకు గురి చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో ప్రవేశపెట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టులో చేపట్టిన సోలార్ నిర్మాణం అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. సహజ విద్యుత్తును అందించాలని లక్ష్యంతో అప్పట్లో రెవెన్యూ శాఖ సంపూర్ణ సహకారాలు అందిస్తూ మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో పలు సోలార్ కంపెనీలు ప్రాజెక్టు పనులను కొనసాగించి సోలార్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆయా కుంటలను వచ్చే కాల్వలను పూర్తిగా మూసేసి చుట్టుముట్టు కంచె, ప్రహరీ నిర్మాణంతో మూసేశారు. ఆయా గ్రామాల మధ్య ఉన్న సంబంధాలను తెంచి దూరాన్ని పెంచేశారు.

(టేక్మాల్-సిరిన్యూస్)





# ప్రజా సేవే లక్ష్యంగా మాణిక్ యాదవ్ కృషి !

## రైతు కుటుంబంలో పుట్టి ప్రజల మనిషిగా ఎదిగి...

- బీఆర్ఎస్ పార్టీకి నమ్మకమైన నేత
- కేటీఆర్, హరీష్‌రావు ఆశీస్సులతో ఎదిగిన నాయకుడు
- కష్టకాలంలోనూ పార్టీకి అండగా ఉన్న నేత
- అమీన్‌పూర్ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం
- కార్పోరేటర్‌గా పోటీ చేయడమే ప్రస్తుత లక్ష్యం
- ఐలాపూర్ మాణిక్ యాదవ్‌పై సిరి ప్రత్యేక కథనం

5





7

## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు

- బతుకమ్మను ఆనందంగా జరుపుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



## భూ సేకరణ పూర్తి చేయాలి

- బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూరి తీసుకోవాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

## వ్యాపార కేంద్రంగా జోగిపేట అభివృద్ధికి కృషి

- జోగిపేటలో నూతన నారాయణి షాపింగ్ మాల్
- ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ

6

# మరణ వాంగ్మూలంపై స్పందించిన సర్కార్!

## సంచలనం రేపిన రిజైన్డ్ డి.ఎస్.పి నళిని లేఖ

- సోషల్ మీడియా వేదికగా వైరల్
- నళినీని కలిసిన కలెక్టర్ హను మంతరావు
- ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా



2

తెలంగాణ ఉద్యమం సమయంలో తన డీఎస్పీ పదవికి రాజీనామా చేసిన తొలి మహిళా పోలీస్ అధికారిణి నళినీ ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అయిన విషయం తెలిసిందే. అలాగే ప్రభుత్వం కూడా ఆమె లేఖపై స్పందించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. ప్రభుత్వం సహాయానికి సిద్ధంగా ఉందన్న విషయాన్ని నళినికి వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామని సీఎం చెప్పిన విషయాన్నికలెక్టర్ హను మంతరావు వెల్లడించారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# మరణ వాంగ్మూలంపై స్పందించిన సర్కార్!

## సంచలనం రేపిన రిజైన్డ్ డి.ఎస్.పి నళిని లేఖ

- సోషల్ మీడియా వేదికగా వైరల్
- నళినీని కలిసిన కలెక్టర్ హనుమంతరావు
- ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) తెలంగాణ ఉద్యమం సమయంలో తన డీఎస్పీ పదవికి రాజీనామా చేసిన తొలి మహిళా పోలీస్ అధికారిణి నళినీ ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అయిన విషయం తెలిసిందే. అలాగే ప్రభుత్వం కూడా ఆమె లేఖపై స్పందించింది. అయితే ఇదే నా మరణ వాంగ్మూలం అంటూ పోస్ట్ చేసిన మాజీ డీఎస్పీ నళిని లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మానవతా దృక్పధంతో ఓ అడుగు ముందుకేసి ఆమె లేఖలో చేసిన విమర్శలు, వ్యాఖ్యలను పట్టించుకోకుండా జిల్లా కలెక్టర్‌ను ఆమెను సంప్రదించమని పంపింది. అంతేకాదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిశారు. ప్రభుత్వం సహాయానికి సిద్ధంగా ఉందన్న విషయాన్ని నళినికి వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామని సీఎం చెప్పిన విషయాన్నికలెక్టర్ హనుమంతరావు వెల్లడించారు.

తెలంగాణ ఏర్పడక ముందు అంటే 15ఏళ్ల క్రితం 2010లో భువనగిరి డీఎస్పీగా పని చేసిన పోలీస్ అధికారిణి నళిని తెలంగాణ ఉద్యమానికి మద్దతు తెలుపుతూ తన ఉన్నతమైన పోలీస్ అధికార పదవికి రాజీనామా చేశారు. ఆమె నిర్ణయం అప్పట్లో సంచలనం రేపింది. అయితే ఇప్పుడు ఆమె ఇదే నా మరణ వాంగ్మూలం అంటూ సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఓ బహిరంగ లేఖ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వైరల్ అవుతోంది. తన అనారోగ్యం, రాజకీయ నిర్లక్ష్యం, చివరి కోరికలను వివరిస్తూ ఆమె ఈ లేఖను పోస్ట్ చేశారు. గత కొంతకాలంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో తీవ్రంగా బాధపడుతున్నానని, తన జీవితం ముగింపు దశకు చేరుకుందని నళిని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. సహాయం కోసం సీఎంకి పెట్టుకున్న దరఖాస్తు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఏ రాజకీయ నాయకుడూ తనను గౌరవించలేదని, తాను చనిపోయాక తన పేరును ఎవరూ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని ఆమె ఆ లేఖలో స్పష్టంగా కోరారు.



### ప్రభుత్వం తరపున భరోసా కల్పించిన కలెక్టర్ హనుమంతరావు..

రిజైన్డ్ డీఎస్పీ నళిని చేసిన విమర్శలు ఎంత వరకు సబబు అనే విషయాన్ని పక్కన పెడితే ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండు సార్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మాజీ డీఎస్పీ నళినికి ఆఫర్ ఇచ్చారు. ఆమె పరిస్థితి, ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యోగాన్ని త్యాగం చేయడాన్ని ఆయన గొప్పగానే భావించి మరోసారి విధుల్లో చేరాలని.. అవసరమైనప్పుడు, అనుకూలంగా ఉండే చోట పోస్టింగ్ కల్పిస్తామని వాగ్దానం చేశారు. అయితే నల్లిని బహిరంగ లేకపై భారీ స్థాయిలో స్పందనలు రావడంతో ప్రభుత్వం కదిలి వచ్చి చూడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును ఆమె దగ్గరకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రభుత్వం తరపున భరోసా ఇచ్చి రమ్మని పంపింది.

# త్వరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తిచేయాలి



### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం సూచనలు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### మెదక్ లో....





**మెదక్ సెప్టెంబర్ 22 (సిరిన్యూస్):** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ఈనెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు.జాతీయ రహదారుల నిర్మాణం,విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు.దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి,భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూ సేకరణలోఎలాంటి ఆలస్యం జరుగకూడదని,జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ రాజ్, డిఎంఓ జోజి, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తుప్రాన్ జైచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దారులు మూసేసి దూరాన్ని పెంచేసి!



- గ్రామ నక్షబాటలు కనుమరుగు
- కంచెలతో అనుసంధాన దారులను మూసేసిన వైనం
- గ్రామాల మధ్య దూరాన్ని పెంచిన అక్రమార్కులు
- అధికారులకు తెలిసినా చర్యలు శూన్యం
- పానాది బాటలను పునరుద్ధరించాలని గ్రామస్థుల డిమాండ్

## సోలార్ కంపెనీల మాయాజాలం

**టేక్మాల్ మండలంలో సోలార్ నిర్మాణంలో ఆయా గ్రామాల మధ్య ఉన్న నక్ష బాటలను, సరిహద్దు దారులను సైతం మూసేసి గ్రామాల మధ్య దూరాన్ని పెంచి ఇబ్బందులకు గురి చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో ప్రవేశపెట్టిన సోలార్ విద్యుత్ ప్రాజెక్టులో చేపట్టిన సోలార్ నిర్మాణం అధికారుల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. సహజ విద్యుత్తును అందించాలని లక్ష్యంతో అప్పట్లో రెవెన్యూ శాఖ సంపూర్ణ సహకారాలు అందిస్తూ మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండలంలో పలు సోలార్ కంపెనీలు ప్రాజెక్టు పనులను కొనసాగించి సోలార్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆయా కుంటలను వచ్చే కాల్వలను పూర్తిగా మూసేసి చుట్టుముట్టు కంచె, ప్రహారీ నిర్మాణంతో మూసేశారు. ఆయా గ్రామాల మధ్య ఉన్న సంబంధాలను తెంచి దూరాన్ని పెంచేశారు.**

**(టేక్మాల్-సిరిన్యూస్)** టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణంలో భారీ ఎత్తున అవినీతితో పాటు ప్రజలను ఇబ్బందులకు గురిచేసే సంఘటనలు చాలా ఉన్నాయని చెప్పాలి. హసన్ మహమ్మద్ పల్లి, తండ నుండి వెంకటాపూర్ గేటు వరకు వెళ్లే దారి, సీతానగర్ వెళ్లేదారి, బాచారం వెళ్లే దారులను మూసేశారన్నారు. కొరంపల్లి నుండి టేక్మాల్, పాల్వంచ నుండి తండకు, మల్కాపూర్ నుండి పల్వంచ నుండి ధనురా, దాదాయిపల్లి గ్రామాలకు మధ్యన పానాది బాటను వ్యవసాయ అవసరాలతో పాటు దుబ్బగట్టులో శ్రీవెంకటేశ్వరుని దేవాలయం ఉంది. ప్రతి ఏడాది ఉగాది రోజు వెంకటేశ్వరస్వామి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తారు. జాతర మహోత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ పానాది బాటన కాలినడకన ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకునేవారు. జాతరకు పెద్ద ఎత్తన జనం వచ్చేవారు. సోలార్ కంపెనీ గ్రామ గ్రామానికి మధ్యగా ఉండే సరిహద్దు ప్రాంతాలను (పానాది) నక్ష బాటలుగా రెవెన్యూ రికార్డులో ఉన్నప్పటికీ తామనుకున్నదే వేదం అనుకుంటూ మధ్యవర్తుల సహాయంతో, గొడవలతో, బెదిరింపులతో, కేసులతో ఆ దారులను మూసివేసి ఆయా గ్రామాలకు సంబంధాలను తెంచి దూరాన్ని పెంచారని గ్రామస్తులు వాపోతున్నారు. దీంతో ఆయా గ్రామాలకు అవసర నిమిత్తం వెళ్లాలంటే మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరం అదనంగా పెరగడంతో పాటు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వారి అవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా గ్రామాల మధ్య ఉన్న (పానాదిబాట) నక్షబాటను, కుంటలను నింపే కాల్వలను తొలగించడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఆయా గ్రామాలకు వెళ్లేదారులను పానాది (నక్షబాటలను) కుంటలను నింపే కాల్వలను పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### చోద్యం చూస్తున్న అధికారులు...

గ్రామ నక్ష బాటలను కమ్మేస్తూ కంచెలు నిర్మించి గ్రామాల మధ్య సుదూరాన్ని పెంచేస్తున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇష్టారీతిగా సోలార్ నిర్మాణాలను చేపట్టి నక్షబాటను మింగేశారు. ఈ విషయంలో అధికారుల నుండి ఎలాంటి అనుమతి కూడా పొందలేదు. గ్రామాలను అనుసంధానం చేస్తూ రహదారిగా ఉండే పానాది రహదారులను కనిపించకుండా చేసినా అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఈ విషయంలో గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమకేమీ పట్టనట్లు వ్యవహరించారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నక్ష బాటలను పునరుద్ధరించి, సోలార్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.







# సిరి ఆధ్యాత్మికం

## శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం





### ఓం శ్రీ మాత్రే నమః

### దేవి దశనామ స్తోత్రము

*గంగా భవానీ గాయత్రీ;*
*కాళీ లక్ష్మీ సరస్వతీ।*
*రాజరాజేశ్వరీ బాలా;*
*శ్యామలా లలితా దశ॥*
*నమస్తే శరణ్యే శివే సానుకంపే;*
*నమస్తే జగద్వ్యాపికే విశ్వరూపే।*
*నమస్తే జగద్వంద్య పాదారవిందే;*
*నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే॥*

## బ్రహ్మచారిణి

**దధానా కరపద్మాభ్యాం;**
**అక్షమాలా కమండలూ।**
**దేవీ ప్రసీదతు మయి;**
**బ్రహ్మచారిణ్యనుత్తమా॥**

దుర్గామాత యొక్క నవ శక్తులలో రెండవది 'బ్రహ్మచారిణి' స్వరూపము. ఇచ్చట 'బ్రహ్మ' అనగా తపస్సు. 'బ్రహ్మచారిణి' అనగా తపమాచరించునది. "వేదస్తత్వం తపో బ్రహ్మ"-'బ్రహ్మ' యనగా వేదము తత్వము, తపస్సు, బ్రహ్మచారిణీ దేవి స్వరూపము పూర్తిగా జ్యోతిర్మయము. మిక్కిలి శుభంకరము అనగా భవ్యము. ఈ దేవి కుడి చేతి యందు జపమాలను, ఎడమ చేతి యందు కమండలువును ధరించును.

హిమవంతుని కూతురైన పార్వతీదేవి ఈ బ్రహ్మచారిణీ దేవి. ఈమె పరమేశ్వరుని పతిగా పొందుటకు నారదుని ఉపదేశమును అనుసరించి ఘోరతపమాచరించెను. ఈ కఠిన తపశ్చర్య కారణముననే ఈమెకు తపశ్చారిణి అనగా బ్రహ్మచారిణి అను పేరు స్థిరపడినది. తపశ్చర్యా కాలమున ఈమె కేవలము ఫల, మూలములను మాత్రమే ఆరగిస్తూ వేయి సంవత్సరములు గడిపినది. కేవలము శాఖముల (పచ్చికాయగూరల) తోటి వంద సంవత్సరములు గడిపినది. కొన్ని దినముల పాటు కఠిన ఉపవాసములతో ఎటువంటి ఆచ్ఛాదనము లేకుండా ఎండలకు ఎండుతూ, వానలు తడుస్తూ తపస్సును కొనసాగించినది. ఇటువంటి కఠిన తపస్సు అనంతరం మూడు వేల సంవత్సరముల కాలము నేలపై రాలిన పండుటాకులను మాత్రమే స్వీకరిస్తూ ఈమె అహర్నిశలు పరమేశ్వరుని ఆరాధించినది. క్రమముగా పండుటాకులను కూడా తినుట మానివేసినది. అనేక వేల సంవత్సరములు నిరాహారముగా నీటిని కూడా ముట్టక తపస్సును ఆచరించినది. పర్ణములను (ఆకులను) కూడా భుజింపకుండా ఉండుటవలన ఈమెకు 'అపర్ణ' అను పేరు కలిగినది.

వేల కొలది సంవత్సరములు కఠినమైన తపస్సును కొనసాగించుట వలన బ్రహ్మచారిణీ దేవి యొక్క శరీరము పూర్తిగా కృషించినది. ఈమె యొక్క ఈ స్థితిని చూచి తల్లియైన మేనాదేవి మిక్కిలి దుఃఖితురాలైనది. ఈమెను ఈ కఠిన తపస్సు నుండి మరలించుటకు తల్లి 'ఉ' 'మా'-"బిడ్డా! వలదు! వలదు!" అని పలికినది. అప్పటి నుండి బ్రహ్మచారిణీ దేవి పేరు 'ఉమా' అని ప్రసిద్ధిగాంచినది.

ఈమె చేసిన ఘోర తపస్సు కారణమున ముల్లోకములలోనూ 'హా.. హా..' కారములు చెలరేగినవి. దేవతలు, ఋషులు, సిద్ధులు, మునులు మొదలగు వారందరూ "బ్రహ్మచారిణీ దేవి యొక్క ఈ తపస్సు కనీ వినీ ఎరుగనట్టి పుణ్యకార్యము. అని, పలుకుతూ ఈమెను ఎన్నో విధములుగా కొనియాడసాగిరి. కడకు పితామహుడైన బ్రహ్మదేవుడు ఆకాశవాణి ద్వారా ఈమెను సంబోధించుచు ప్రసన్నమైన స్వరముతో ఇలా పలికాడు. "దేవీ! ఇటువంటి కఠోర తపస్సును ఇంతవరకును ఎవ్వరునూ ఆచరించలేదు. ఇది నీకే సాధ్యమైనది అలౌకికమైన నీ తపశ్చర్య సర్వత్రా శ్లాఘింపబడుచున్నది. నీ మనోవాంఛ సంపూర్ణముగా నెరవేరుతుంది. చంద్రమౌళియైన ఆ పరమేశ్వరుడు అవశ్యముగా 'నిన్ను పత్ని'గా స్వీకరించగలడు ఇక నీవు తపస్సును విరమించి ఇంటికి మరలుము. త్వరలోనే నీ తండ్రి (హిమవంతుడు) నిన్ను ఇంటికి తీసుకొని పోవుటకై వస్తాడు.

దుర్గామాత యొక్క ఈ రెండవ స్వరూపము భక్తులకును, సిద్ధులకును అనంత ఫలప్రదము. ఈమెను ఉపాసించుటచే మానవులలో తపస్సు, త్యాగము, వైరాగ్యము, సదాచారము, సంయమనము వృద్ధి చెందుతాయి. జీవితము నందు ఎటువంటి ఒడుదుడు కులు ఎదురైననూ దేవి అనుగ్రహముచే వారి మనసులు కర్తవ్య మార్గము నుండి మరలవు. లోకమాత అయిన బ్రహ్మచారిణీ దేవి కృప వలన వారికి (ఉపాసకులకు) సర్వత్రా సిద్ధి, విజయము ప్రాప్తించును.

దుర్గామాత యొక్క నవ శక్తులలో రెండవది 'బ్రహ్మచారిణి' స్వరూపము. ఇచ్చట 'బ్రహ్మ' అనగా తపస్సు. 'బ్రహ్మచారిణి' అనగా తపమాచరించునది. "వేదస్తత్వం తపో బ్రహ్మ"-'బ్రహ్మ' యనగా వేదము తత్వము, తపస్సు, బ్రహ్మచారిణీ దేవి స్వరూపము పూర్తిగా జ్యోతిర్మయము. మిక్కిలి శుభంకరము అనగా భవ్యము. ఈ దేవి కుడి చేతి యందు జపమాలను, ఎడమ చేతి యందు కమండలువును ధరించును.



సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా విభూషణ్"
చౌడూరి నరసింహారావు
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు



# ప్రజా సేవే లక్ష్యంగా మాణిక్ యాదవ్ కృషి !

## రైతు కుటుంబంలో పుట్టి ప్రజల మనిషిగా ఎదిగి...



- బీఆర్ఎస్ పార్టీకి నమ్మకమైన నేత
- కేటీఆర్, హరీష్‌రావు ఆశీస్సులతో ఎదిగిన నాయకుడు
- కష్టకాలంలోనూ పార్టీకి అండగా ఉన్న నేత
- అమీన్‌పూర్ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం
- కార్పోరేటర్‌గా పోటీ చేయడమే ప్రస్తుత లక్ష్యం
- ఐలాపూర్ మాణిక్ యాదవ్‌పై సిరి ప్రత్యేక కథనం

### ప్రజా సేవలో ముందడుగు...

ఐలాపూర్ మాణిక్ యాదవ్ రైతు కుటుంబంలో పుట్టి పెరిగారు. వ్యవసాయ కష్టాలు చూసి పెద్దవారైన ఆయన విద్యారంగంలో కష్టపడి ముందుకు సాగారు. తనలాగే కష్టపడే మనస్తత్వం ఉన్న వారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తున్నారు. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎప్పుడూ ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలకు పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నారు. చిన్న వయసులోనే సామాజిక సేవలపై ఆసక్తి పెంచుకొని, బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా చేరవేయడానికి కృషి చేస్తున్నారు.

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 22 (సిరిన్యూస్) :** రైతు కుటుంబంలో పుట్టి ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు ఐలాపూర్ మాణిక్ యాదవ్. చిన్నప్పటి నుంచి వ్యవసాయ వాతావరణంలో పెరిగిన ఆయన వ్యవసాయం వల్ల కష్టాలను అనుభవిస్తూనే ఉన్నతమైన చదువులు చదివారు. ట్యూషన్లు చెబుతూ తన చదువును కొనసాగిస్తూనే ఉన్నతమైన లక్ష్యాలను అలవర్చుకున్నారు. నలుగురికి సాయం చేయాలనే తలంపుతోనే రాజకీయ, సామాజిక రంగాల్లో ముందడుగు వేశారు. ఆ దిశలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరి అచిరకాలంలోనే పార్టీకి నమ్మకమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ జెండాను మాత్రం విడవకుండా కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. రానున్న ఎన్నికల్లో కార్పోరేటర్‌గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

చిన్నతనం నుండి కష్టాలను ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో ఉన్నత విద్యావంతుడిగా ఎదిగి, రాజకీయంలో తనకంటూ ముద్ర వేసి ప్రజా సేవలో తలమునకలయ్యారు ఐలాపూర్ మాణిక్ యాదవ్. ప్రస్తుతం ఒక నిపుణుడైన అడ్వకేట్‌గా పని చేస్తూ ప్రజలకు లీగల్ సర్వీసులు ఉచితంగా అందిస్తున్నారు. ప్రస్తుతం మాణిక్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీల నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు. ప్రజా సేవల పట్ల మక్కువ, పార్టీ ఆదేశాలకు కట్టుబడి పనిచేస్తున్నారు.



### కేటీఆర్, హరీష్‌రావుకు నమ్మకమైన నేతగా...

బీఆర్ఎస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జెండా పట్టుకుని నడిపించిన వ్యక్తి మాణిక్ యాదవ్. ఎప్పుడూ పార్టీకి కట్టుబడి ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావుల అండదండలతో, నమ్మకమైన వ్యక్తిగా కొనసాగుతున్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో మంచి నీరు, డ్రైనేజ్, విద్యుత్ సమస్యలు, పబ్లిక్ ఫెసిలిటీస్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ వృద్ధులు, మహిళలకు సహాయం చేస్తున్నారు.

### కార్పోరేటర్ పదవికి సిద్ధం...

రానున్న ఎన్నికల్లో కార్పోరేటర్‌గా నిలబడి గెలుపొందడమే మాణిక్ యాదవ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్పొరేటర్ పదవికి పోటీ చేసి, ప్రజల ఆశీస్సులతో గెలిచి, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలనే సంకల్పాన్నిపెట్టుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, బిఆర్ఎస్ సీనియర్ నేతలు ఇచ్చే మార్గదర్శకత్వంతో ముందుకు సాగుతూ, ప్రజా సేవను జీవిత లక్ష్యంగా కొనసాగిస్తున్నారు. ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో నిలబడి మరింత ప్రజాసేవ చేయాలనే ఉద్దేశ్యాన్ని మాణిక్ యాదవ్ వెల్లడించారు.



# పార్వతీ దేవి సౌకుమార్యం

**శ్రీనాథ మహా కవి విరచిత హర విలాస కావ్యం లో పార్వతీ దేవి తనూలావణ్యతను తెలిపే సుప్రసిద్ధ పద్య రత్నమిది.**

ఉ: ఎక్కడ లేరె వేల్పులు సమీప్సిత
దాతలు, ముద్దుకూన ! నీ
వెక్కడ ? ఘోర వీర తపమెక్కడ ?
యీపటు సాహసిక్యముల్
తక్కు ,'శిరీషపుష్ప మవధాన పరత్వ
మునన్ మధువ్రతం
బెక్కిన నోర్చునో? విహగ మెక్కిన
నోర్చునొ ? నిశ్చయింపుమా?
హరవిలాసం- 4: ఆ: శ్రీనాథ
మహాకవి!

ఓముద్దుకూనా!పార్వతీ !కోరిన కోర్కెలు దీర్చుటకు, దేవతలెందరోగలరుగదా! పరమేశ్వరుని గూర్చియే తపమేల? సుకుమారివి నీవిక్కెడ? ఘోర మైనయీకఠోర తపమెక్కడ? ఈదుస్సాహసమును వీడుము, శిరీష పుష్పము పై తుమ్మెద వ్రాలిన నోర్చునుగాని, పక్షివ్రాలిన నోర్వ నేరదుగదా! యని దీనిభావము.

పార్వతి పరమేశ్వరుని భర్తగా బడయఁ గోరి తపమాచరింపఁ బోవుచు ,తండ్రి హిమవంతుని యనుజ్ఞ బడయుటకేగ, గిరిజ నిశ్చయమును విని, సుకుమారివి నీవు తపమొనరింపలేవు. ఈదుస్సాహసమున వీడుమని హిమవంతుడామెకు నచ్చజెప్పు సందర్భము.

"దిరిసెన పూవు మిగుల మృదువైనది. అది తుమ్మెద సోకు నోర్చునుగాని, బలమైన పక్షి సోకు నోర్వజాలదని చెప్పుచు, అన్యాపదేశముగా శంకరునితో నీకు పొందు అనుచితము. అనిసూచించెను.

పార్వతిని శిరీషపుష్పముతో బోల్చియామె సుకుమార ప్రకృతిని, శంకరుని యందు విహంగోపమమును, జెప్పి యతని మొఱటుతనమును కవి నిరూపించెను.

ఈరీతిని శ్రీనాధుని కవిత్వము వ్యంగ్య వైభవ విలసితమై యొప్పారును!

నిదర్శనాలంకారము.

సేకరణ మరియు విశ్లేషణ:
"సాహిత్య కళా

# భూ సేకరణ పూర్తి చేయాలి

- **బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూరి తీసుకోవాలి**
- **మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):** బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం రెవిన్యూ , ఆర్ అండ్ బి , ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు ఆదేశించారు. సోమవారం అందోల్ నియోజకవర్గంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటించారు. ఈ సందర్భంగా జోగిపేట పట్టణంలో ఆర్ అండ్ బి ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.. జోగిపేట-అజ్జమర్రి బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి పై ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సమీక్షలో బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పూర్తి చేయాలనీ మంత్రి ఆదేశించారు బ్రిడ్జి కు అనుసంధానం చేసే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి వెల్లడించారు . రెవిన్యూ , ఆర్ అండ్ బి , ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయం చేసుకొని బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులకు దిశానిర్ధేశం చేశారు . భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలన్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జోగిపేటఅజ్జమర్రి మార్గంలో మంజీరా నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణంతో పాటు ఇరువైపులా రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే మెదక్ జిల్లాలోని చిలిపిచెడ్, మండలంతో పాటు సంగారెడ్డి జిల్లాలోని అందోల్, హత్నూర మండలాల ప్రజలు జోగిపేటకు రాకపోకలు సాగించడానికి సులువుగా ఉంటుందన్నారు. ఈ మార్గంలో బ్రిడ్జితో పాటు నూతన రోడ్డు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇందుకు పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన రోడ్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు. మత్తకేసారం రోడ్డు నిర్మాణం పనులు, కుసులూరు_గార్లపల్లి రహదారి నిర్మాణం పనుల పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు .పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో చేపట్టిన రోడ్డు నిర్మాణం పనులు, విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ వసంత్ నాయక్, ఏ నర్సింహులు , డిఈ రవీందర్, ఏ ఈ ఈ శశాంక్, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు

# వ్యాపార కేంద్రంగా జోగిపేట పట్టణ అభివృద్ధికి కృషి

- **జోగిపేటలో నూతన నారాయణి షాపింగ్ మాల్**
- **ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ**
- **ముఖ్యఅతిథిగా ఫోక్ సింగర్ నాగ దుర్గ**

**అందోల్ సెప్టెంబర్ 22 (సిరి న్యూస్):** ఆందోల్ నియోజకవర్గం ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జోగిపేట లో అతిపెద్ద షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను మంత్రి అభినందించారు .ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ వ్యాపార కేంద్రంగా జోగిపేట పట్టణ అభివృద్ధి కి కృషిచేస్తున్నామన్నారు. షాపింగ్ మాల్ ముఖ్యఅతిథిగా ఫోక్ సింగర్ నాగదుర్గ హాజరై షాపింగ్ మాల్ లో డ్యాన్సు, స్టెప్పులు, చేస్తూ ,మహిళలకు, యువకులకు అల్లరి చేసి నవ్వుల చిరుజల్లు కురిపించింది. ఈ కార్యక్రమం లో ఫోక్ సింగర్ నాగ దుర్గ , సురేందర్ గౌడ్ , పీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , డాకూర్ వెంకటేశం , ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేదు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గుర్రం కృష్ణ, నందు, శేఖర్, రాజు, సతీష్, అనిల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .





# కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబురాలు

- బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) : మహిళలందరూ బతుకమ్మను ఆడి, పాడి గౌరమ్మను పూజించడం ఈ పండుగ ప్రత్యేకత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాంప్రదాయ ఉత్సవం బతుకమ్మ పండుగను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు. మొదటి రోజు ఉత్సవాలను రెవెన్యూ, సర్వే, ల్యాండ్ రికార్డుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సబ్ కలెక్టర్ ఉమా హారతి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌ఓ పద్మజారాణి, కలెక్టరేట్ విభాగాల మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భముగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, ప్రత్యేకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ ను గ్రామాలు ,పట్టణాలలో మహిళలు , ఆనందంగా జరుపుకునే పూల పండుగ అని అన్నారు . మహిళలు సాంప్రదాయ గా పూలతో అలంకరించిన బతుకమ్మను గౌరమ్మ కు అర్పిస్తూ కొలుస్తారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో మహిళలు పూలతో అలంకరించిన బతుకమ్మను ఉత్సాహంతో ఆడుతూ పాటలతో పూజిస్తారు. ఈ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక గుర్తుగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. తొమ్మిది రోజుల పాటు దైవభక్తి, ఆనందోత్సాహంతో పండుగను జరుపుకోవాలని, అందరూ సంతోషంగా ఈ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి ఐనెస్ , పి డి ఐ సి డి ఎస్ లలితకుమారి , రెవెన్యూ , సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ,కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సిబ్బంది సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత

- హోమ్ గార్డ్స్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేత
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) : జిల్లా పోలీసులతో పాటు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు సేవలందిస్తున్న హోమ్ గార్డ్స్ కూడా పోలీసు శాఖలో అంతర్ భాగమే అని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ రాష్ట్ర గౌరవ డిజిపి ఆదేశానుసారం సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో హోమ్ గార్డ్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ ను అందజేయడం జరిగిందన్నారు. కాలం ఏదైనా నిరంతరం ప్రజలకోసం శ్రమించే సిబ్బంది శ్రేయస్సు కోసం ఆలోచించే.. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ.. హోమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత చురుకుగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. హోమ్ గార్డ్స్ సిబ్బంది ఎవరికైన వ్యక్తిగత లేదా డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్, ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియల్, హోమ్ గార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొండాపూర్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) : వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం నాడు కొండాపూర్ వలయాధికారి కార్యాలయాన్ని జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ సందర్శించారు, కొండాపూర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పీ గారితో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డు లను తనఖీ చేస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్ లో నమోదు చేయాలని అన్నారు. గ్రేవ్ కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని, మర్డర్, డౌరీ డెత్ కేసులలో ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరాన్ని బట్టి టెక్నికాల్ సపోర్ట్ తీసుకోవాలని అన్నారు. సర్కిల్ పరిదిలో గల పోలీసు స్టేషన్ లను తరుచూ విజిటింగ్ చేస్తూ.. ఆయా కేసులలో ఎస్.హెచ్.ఓ లకు తగు సలహాలు సూచనలు చేయాలని సూచించారు. సర్కిల్ పరిదిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ షీట్స్ తెరిచిన వ్యక్తులను చెక్ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. ముఖ్యంగా ఆస్థి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్" గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, వాహనాల వేగం అదుపునకు ర్యాంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్ములు, సూచిక బోర్డు లను, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలన్నారు. సర్కిల్ పరిదిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి, లాంగ్ పెండింగ్ కేసులను, ఎన్.బి.డబ్ల్యూ లను ఎక్జిక్యూట్ చేయాలని సూచించడం జరిగింది. సర్కిల్ కార్యాలయ, రికార్డుల మెయింటనెన్స్ ఇన్వెస్టిగేషన్ తీరు బాగుందని, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, సిబ్బందిని ఎస్పి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీ లలో ఎస్పి వెంబడి సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సిసి విజయ్ పవార్ లు ఉన్నారు.



# సంగారెడ్డి జిల్లా పోలీసులకు ప్రత్యేక గ్యాస్ పంపిణీ సౌకర్యం

## గ్యాస్ పంపిణీ ఆటోను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్): పోలీసు సిబ్బంది సౌకర్యార్థం గ్యాస్ సిలిండర్‌ను ఆటో ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎస్పీ అన్నారు. సిలిండర్ అవసరమున్న సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని, బుకింగ్ చేసిన తర్వాత, రెండు రోజుల కాల వ్యవదిలో పోలీసు విభాగంచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటో ద్వారా గ్యాస్ సిలిండర్‌ను గృహద్వారం వద్దకు తీసుకురావడం జరుగుతుంది అన్నారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా సిబ్బందికి సులభమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్, ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియల్, హోమ్ గార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# అమెరిక పర్యటనలో ఆదర్శ్ రెడ్డి

## సాదరంగా కలుసుకున్న న్యూ జెర్సీ తెలంగాణ సంఘం అధ్యక్షుడు భగవాన్ రెడ్డి

అమీన్ పూర్, సెప్టెంబర్ 22 (సిరిన్యూస్): పటాన్ చెరు బిఆర్‌ఎస్ పార్టీ కోఆర్డినేటర్ అమెరిక పర్యటనలో భాగంగ సోమవారం రోజున న్యూజెర్సీ తెలంగాణ సంఘం అధ్యక్షుడు భగవాన్ రెడ్డి మరియు వారి బృందాన్ని సాదరంగ కలుసుకొని, వారిని ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయల ప్రాచుర్యం, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని అమెరికాలో నిలబెట్టడంలో ఎన్నారైల పాత్ర కీలకమని పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్



నార్సింగి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ను అమలు పరుస్తూ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకంగా అమలు చేయాలని, అర్హులైన వారికే ఇండ్లు ఇవ్వాలని ఆదేశించింది. ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరగకుండా, ఖచ్చితంగా అర్హులకే అందేలా ఇందిరమ్మ కమిటీలను నియమించి, ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా అనేక చర్యలు తీసుకుంది. గత నెల 23 న కలెక్టర్ రాహుల్ రాజ్ మండల పర్యటన సందర్భంగా పథకం పారదర్శకత కోసం పలు సూచనలు చేస్తూ ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను తెలుపుతూ సూచిక ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను తెలుపుతూ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించి నెల గడుస్తున్నా, సాక్షాత్తు కలెక్టర్ ఆదేశాలనే బేఖాతరు చేస్తూ ఇంత వరకు కొన్ని కార్యాలయాలలో సూచిక బోర్డు లు ఏర్పాటు చేయక పోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేర్లు బహిర్గతం చేయడం ఇష్టం లేకనా, లబ్ధిదారుల ఎంపిక లో ఏమైనా అవకతవకలు జరగడం వల్లనా, లేక మరే కారణం చేతనా కలెక్టర్ ఆదేశాలను అమలు పరచక పోవడానికి కారణం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు ఇకనైనా స్పందించి వెంటనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను తెలుపుతూ కార్యాలయం వద్ద సూచికను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పులను కొలిచే సంస్కృతి
# తెలంగాణ సొంతం



చేగుంట సెప్టెంబర్, 21(సిరి న్యూస్): పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని చేగుంట కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ తెలిపారు. మండల ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తిని ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని తెలిపారు. బతుకమ్మలు నిమ్మజనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మండలం లో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## దళిత మహిళ ఆత్మహత్యపై డీఎస్పీ విచారణ



చేగుంట, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్): పంచాయతి కార్యదర్శి వేధింపులతో దళిత మహిళ ఆత్మహత్య చెసుకున్న సంఘటన పై తూప్రాన్ డిఎస్పి విచారణ చేశారు. చేగుంట మండలం పొలంపల్లి గ్రామం లో సోమవారం తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పై విచారణ నిర్వహించారు. ముందుగా ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీ భర్త అంజయ్య ను విచారించారు. అనంతరం సాక్షులను నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీకి వెళ్లి పంచాయతి కార్యదర్శి కాళ్ళు మొక్కించుకున్న సంఘటన పై విచారించారు. లక్ష్మీ ఆత్మహత్య చేసుకున్న చెరువు వద్ద సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ చైతన్యకుమార్ రెడ్డి, దళిత సంఘం నాయకుడు కొండిస్వామి, లక్ష్మణ్, మల్లేష్, రాజు, దుర్గయ్య, స్వామి, రమేష్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శిని సస్పెండ్ చేయండి



- జిల్లా కలెక్టర్, ఎస్పీలకు దళిత సంఘాల ఫిర్యాదు

మెదక్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్): దళిత మహిళ కొండి లక్ష్మి( 44) ఆత్మహత్య కు కారణమైన పొలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్, మాలమహానాడు, ఎమ్మార్పీఎస్ సంఘాల అధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ నాగేష్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయంలో మెదక్ డిఎస్పి కి విన్నవించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జాతీయ మాల మాహనాడు జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ్ లు మాట్లాడుతూ.. మెదక్ జిల్లా చేగుంట మండలం పొలం పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ కొండి లక్ష్మీ (44) ఈనెల 4 వ తేది నాడు గ్రామ పంచాయతి కార్యదర్శి వైశ్యకులానికి చెందిన స్రవంతిని మా ఇంటి ముందు మొరిలను శుభ్రం చేయాలని అడుగగా ఎందె ఎక్కువ మాట్లాడుతున్నావని కులం పేరుతో దూషించి దాడి చేసి మురికి కాలవలలో నూకెసిందన్నారు. అంతటితో అగకుండ గ్రామ పంచాయతి కార్యాలయానికి పిలిపించుకొని కాళ్ళు మొక్కించుకొని అవమానపర్చిందన్నారు.. అంతటి తో ఆగకుండా దళిత మహిళ పై తప్పుడు కేసు పెట్టిందన్నారు.. ఈ అవమానాన్ని భరించలేక లక్ష్మీ ఈనెల 12న గ్రామ చెరువలో దూకి ఆత్మహత్య చెసుకుందన్నారు.. దళిత మహిళ ఆత్మహత్యకు కారణమైన పంచాయతి కార్యదర్శి స్రవంతి పై చేగుంట పోలీసుల నమోదు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని కోరారు. బాధిత దళిత మహిళ లక్ష్మీ కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వ అధికారుల హామి ప్రకారం కుటుంబానికి భూ పంపిణి చేసి, ఉద్యోగం ఇచ్చి పునరావాసం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుబాషి సంజీవ్, హన్మకొండ దయాసాగర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా నాయకులు బిక్షపతి, జాతీయ మాలహనాడు జిల్లా ఆనందం, సంజీవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ టీఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- నూతన జిల్లా అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్





మెదక్ ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్): ఎస్టీయు టిఎస్ మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టియు టిఎస్ మెదక్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం మెదక్ పట్టణంలోని ఎస్టీయు భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో మెదక్ జిల్లా అధ్యక్షులుగా రాజగోపాల్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా నరేష్ ఆర్థిక కార్యదర్శిగా కిష్టయ్య రాష్ట్ర కౌన్సిలర్లుగా శ్రీనివాస్ పోచయ్య మహేందర్ రెడ్డి రాజ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా కుమార్ శివప్రసాద్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా అశోకు రెడ్డి వేణుగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులుగా చల్లా రవి భూపతి గౌడ్ అశోక్ నర్సింలు అరుణ్ కుమార్ రమేష్ గౌడ్ శ్రీనివాస్ జిల్లా కార్యదర్శిగా మాయ చారి పాండు సుభాష్ దుర్గ రాములు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ తెలిపారు.

# ప్రారంభమైన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

మనోహరాబాద్, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్): దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన మనోహరాబాద్, మండలంలోని కాలకల్ బంగారమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేకంగా దుర్గాదేవి మాలలు ధరించి అమ్మవారిని ప్రతిష్టించి పూజ నిర్వహించారు. కాలకల్ బంగారం ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి, నాగులపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి నాయకుడు నత్తి మల్లేష్ ముదిరాజ్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, జావిద్ పాషా, బాబి తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు రోజుకో అవతారంలో అమ్మవారు భక్తు లకు ప్రత్యేక దర్శన ఇస్తుందని దుర్గాదేవి భక్తులు తెలిపారు.





## బీవీఆర్ఐటీతో జపాన్‌లోని సాగ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం

- జపాన్ లో విద్య ఉపాధి అవకాశాలు
- ఫారిన్ భాష సెంటర్ లోగో ఆవిష్కరణ

**నర్సాపూర్ సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, జపాన్ దేశం ప్రముఖ సాగ విశ్వ విద్యాలయంతో సోమవారం బీ వి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (BVRIT)ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే అన్నారు సాగా యూనివర్సిటీ ప్రొ. డా. యుకియో నాగనో, డాక్టర్ అకిహిరో సుజుకి డీన్,స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, జపాన్ దేశం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు జపాన్ దేశం వచ్చి ఇంటర్షిప్ విద్య ఉపాధి అవకాశాలు పొందేందుకు జపాన్ ఒక మంచి స్థానమని స్టూడెంట్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులు మంచి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు జపాన్ ఒక మంచి అవకాశం కల్పిస్తుందని అన్నారు. పవర్, ఇంధన రంగాలు, వ్యవసాయం, ప్లాంట్ టెక్నాలజీ, ఐటి రంగం, పర్యావరణం , మేనేజ్ మెంట్ సైన్సెస్, బయో ఇన్ఫర్మాటిక్స్ డేటా సైన్సెస్ బయో సైన్సెస్ , టెక్నాలజీ ఆవిష్కరణలు విద్య పరిశోధన మానవ అభివృద్ధిపై అధిక నైపుణ్యం కలిగిన విద్యా, మానవ వనరుల సంస్థ భాగస్వాములు తమకు చాల ముఖ్యామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ కె.వి. రాజు మాట్లాడుతూ తమ విద్య సంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు ఎక్కడ మెరుగుగా ఉంటాయో గుర్తించి అటువంటి మంచి అవకాశాలు కల్పించటమే తమ ప్రధాన కర్తవ్యం అని అందుకు అవసరమైన విదేశీ విశ్వవిద్యాలయాలు తమ కళాశాలకు వస్తున్నాయని అన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తమ విద్య సంస్థ కృషి నిరంతరం ఉంటుందని అన్నారు.. జపాన్ దేశ సాగ విశ్వవిద్యాలయ ప్రతినిధులు డాక్టర్ అకిహిరో సుజుకి డీన్,స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, జపాన్ శ్రీ విష్ణు విద్య సంస్థల చైర్మన్ శ్రీ కె వి విష్ణురాజు ఇద్దరు అవగాహనా ఒప్పందల పై సంతకాలు చేశారు. "ఇమాజిన్ జపాన్" పెయింటింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల కు ఈ వేదికపై బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఫారిన్ లాంగ్వేజెస్ సెంటర్ లోగోనూ ఆవిష్కరణ చేశారు ఈ కేంద్రం విద్యార్థులకు అంతర్జాతీయ విదేశీ భాషా నైపుణ్యాలను అందించి, ఉన్నత విద్య, పరిశోధన, విదేశీ వృత్తి అవకాశాలకు దారి చూపడం లక్ష్యంగా విద్యార్థులకు సహాయ పడుతుందని అందుకోసమే ఈ ఫారిన్ లాంగ్వేజ్ సెంటర్ ను ప్రారంబిచారని అన్నారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ శాస్త్రీయ నృత్యం, జపాన్ సంప్రదాయ నృత్యం, హృద్యమైన జపనీస్ పాటలు కలిపి భారత్‌జపాన్ సంస్కృతుల సమన్వయాన్ని అద్భుతంగా ప్రతిభంభించారు.. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్య సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ , డాక్టర్ ఏ రమేష్, వైపర్ ప్రిన్సిపాల్ పరుచూరి సతీష్ చంద్ర, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ డీన్ ఆర్&డీ డా. రాజు ఏడ్ల, రవి కిరణ్ , ఇండస్ట్రియల్ రిలేషన్స్, జిసాక్ నుంచి కె. ప్రణీత మరియు జపనీస్ భాషా ఉపాధ్యాయురాలు లవీనా అరోరా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగ అధిపతులు, (HODs), డీన్స్, ఫాకల్టీ మెంబర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాలపై అవగాహన



**మనోహరాబాద్, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ జోష్ణ దేవి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారాలపై అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకు మెడికల్ అసెస్మెంట్ చేయించారు. బాలింతలకు హెచ్ బి పర్సంటేజ్ టెస్టులు చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా తయారుచేసిన వివిధ రకాల పౌష్టికాహారాలు తయారుచేసి స్టాల్ ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు ఇలాంటి పౌష్టికాహారాలు తీసుకుంటేనే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని ఈ కార్యక్రమానికి వచ్చిన తాసిల్దార్ ఆంజనేయులు, ఎంఈఓ తదితరులు పాల్గొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు

- గ్రామ శివారులో 8 ఎకరాల స్థలం సేకరణ



**వెల్దుర్తి సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల గ్రామ శివారులో సర్వేనెంబర్ 1231లో ఉన్న 8 ఎకరాల విస్తీర్ణం గల భూమిని జిల్లా కలెక్టర్ మెదక్ ఆదేశాల మేరకు బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకై మంజూరు చేయడం జరిగింది. ఇట్టి భూమిని సోమవారం వెల్దుర్తి మండల తహసిల్దార్ బాల లక్ష్మి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మెదక్, వారికి స్వాధీన పరచడం జరిగినది. అని మండల తాహాసిల్దార్ తెలిపింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, సర్వేయర్, జిల్లా కోఆర్డినేటర్ గౌతమ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారుల గైర్హాజరు

- అన్నిశాఖల వారు పాల్గొనాలన్న తహసీల్దార్



**నార్సింగి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం ఈ వారం కూడా జరిగింది. ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిన 14 శాఖల అధికారులు, తహశీల్దార్ ఎంపీడీవో, ఎస్సై, మండల విద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి, మండల వైద్య ఆరోగ్య అధికారి, పశు వైద్యాధికారి, ఐకెపి, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తప్పకుండా హాజరు కావాల్సి ఉండగా ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీవో ఆనంద్, ఇంచార్జి ఏ.పీ.ఎం శ్రీనివాస్, ఇరిగేషన్ ఏ.ఈ సాయి కిరణ్, ఏఎస్ఐ మిస్బాఉద్దీన్ లు మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు ప్రజావాణి కి గైర్హాజరయ్యారు. రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తొలుత ప్రతి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తూ, అనంతరం ప్రజలకు మరింత సౌకర్యం కలిగేలా జిల్లా కలెక్టర్ల ను ఆదేశించి, ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగేలా ఆదేశించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను పెడచెవిన పెడుతూ కొందరు అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోవాల్సిన వారు మళ్ళీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పోవలసి ఉంటుందా? గత తహశీల్దార్ షేక్ కరీం అన్ని శాఖల అధికారులు ప్రజా వాణి కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఎన్నో సార్లు చెప్పినా అధికారులలో మార్పు రాలేదు. ఈ సోమవారం జరిగిన ప్రజా వాణి కార్యక్రమానికి అధికారుల గైర్హాజరు పై తహశీల్దార్ గ్రేస్ బాయి ను వివరణ కోరగా ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు తప్పకుండా హాజరు కావాల్సి ఉన్నా కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరు అవుతున్నారని అన్నారు. మిగతా అధికారులు తాము క్షేత్ర స్థాయి పర్యటన, ఇతరత్రా పనులలో లో ఉన్నామని అంటున్నారని, ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలు, ఇతరత్రా పనులు మిగతా రోజులలో చూసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం పై అధికారుల నిర్లక్ష్యం సహించబోమని, ఇకపై తప్పకుండా హాజరు కావాలని ఆజ్ఞాపించారు.

## నీటి గుంతలు

- ప్రయాణికుల వెతలు
- రోడ్డుపై గుంతలతో చిద్రం
- ప్రయాణికులారా జర భద్రం
- ట్రాక్టర్ల కేజీవీల్స్ తో రోడ్డుపై ప్రయాణం అస్తవ్యస్తం



**మాసాయిపేట సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** మాసాయిపేట మండల కేంద్రం నుండి పోతాన్ పల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో వర్షపు నీటితో భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండల కేంద్రం నుండి పోతాన్ శెట్టిపల్లి, పోతాన్ పల్లి, చేగుంట మండలంలోని పెద్దశివనూర్, చందాయిపేట, తండాలు, గోపాల్ పూర్, కసాన్ పల్లి తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలకు ఈ రోడ్డుపై ప్రయాణించడం కష్టంగా మారింది. మాసాయిపేట నుండి పోతాన్ పల్లి గ్రామానికి 7 కిలోమీటర్ల మేర ఉన్న తారు రోడ్డు పూర్తిగా ఫుల్ కేజీవీల్ తో ట్రాక్టర్లు ప్రయాణించడంతో కేజీవీల్స్ గీతలు పడి రోడ్డు చిద్రమైంది. కేజీవీల్స్ తో ట్రాక్టర్ లు రోడ్డుపై ప్రయాణించడాన్ని అధికారులు అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణించే వారికి ప్రమాదాలు వాటిల్లే ప్రమాదం ఉంది. అటుగా ప్రయాణించే వారు జాగ్రత్తగా ప్రయాణించాలి.వర్షాలు భారీగా కురుస్తుండడంతో రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ రోడ్డుపై మరొకసారి తారు (రీ బీట్) వేసి ప్రయాణికుల సమస్యను ఆర్ అండ్ బి అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి



- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి
- పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించాం

**పెద్దశంకరంపేట సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించడం జరిగిందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.. సోమవారం సాయంత్రం పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో పెద్దశంకరపేట మండల పరిధిలోని ఇసుకపాయల తాండాకు చెందిన సుమలత అనే మహిళకు 2017లో వివాహం జరిగిందని ఉద్దేశపూర్వకంగా కళ్యాణ లక్ష్మి చెక్కు ఇవ్వలేదని తనపై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు.. ఆమె భర్త నాలుగు వివాహాలు చేసుకున్నట్లు అధికారులు గుర్తించి చెక్కు మంజూరు చేయలేదని వివరించారు. ప్రస్తుత ఎమ్మెల్యే సంజీవరెడ్డి గత సంవత్సరం నర నుండి దాదాపు రెండు సంవత్సరాల నుండి వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్దిదారులకు కళ్యాణ్ లక్ష్మి అప్లికేషన్ లపై ఎమ్మెల్యే సంతకాలు పెట్టకుండా ఆపుతున్నారని అందుకు సంబంధించిన ఆన్లైన్ స్టేటస్ పేపర్లు సాక్ష్యంగా ఉన్నాయని చూపించారు.... వీటిపై కలెక్టర్కు కూడా కంప్లైంట్ ఇచ్చి తొందరగా లబ్ధిదారులకు చెక్కులు అందేలా చూడాలని కలిసి వచ్చామని చెప్పారు... కక్షపూరిత రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. నాయకులు రమేష్ దత్తు మాణిక్ రెడ్డి సుభాష్ అశోక్ అంజయ్య గోపాల్ యాదవ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు..

# సమస్యలుంటే పోలీసులను నేరుగా కలవండి

- జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



**మెదక్ సెప్టెంబర్ 22 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు,ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా,జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 13 ఫిర్యాదులను స్వీకరించారు.ప్రజల సమస్యలను విని,వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు.ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ,సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి,సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని,శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం"అని పేర్కొన్నారు.అలాగే, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్ర సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.



# పర్మిట్ రూమ్ లో అనుమాదాస్మకంగా వ్యక్తి మృతి



**నర్సాపూర, సెప్టెంబర 22 (సిరి న్యూస్) :**నర్సాపూర్ పట్టణంలో శ్రీనివాస వైన్స్ పర్మిట్ రూంలో అనుమాదాస్మకంగా వ్యక్తి మృతి చెందారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి నర్సింలు (35) అదే గ్రామానికి చెందిన పోచయ్య తో కలిసి ఇద్దరు ఆదివారం ఉదయం నర్సాపూర్ కి వెళ్లారు మద్యం సేవించి పడిపోయిన పోచయ్యను భార్య యాదమ్మ సాయంత్రం ఆటోలో ఇంటికి తీసుకువచ్చామని మీ భర్త నర్సింలు కూడా ఎక్కడ ఉన్నారు చూడమని దాసరి సంధ్యకు చెప్పారు ఆమె వెంటనే అత్త నర్సమ్మ మరిదితో కలిసి నర్సాపూర్ లో వెతుకుతుండగా శ్రీనివాస్ వైన్స్ పర్మిట్ రూమ్ లో నర్సింలు అపస్మారక స్థితిలో పడి ఉన్నారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా వైద్యులు పరిశీలించి మృతి చెందారు అని అన్నారు తన భర్త మరణం అనుమానంగా ఉందని భార్య సంధ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తాము అని ఎస్సై లింగం తెలిపారు

# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**నర్సాపూర్ సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** మండలంలోని తుజల్ పూర్ గ్రామానికి చెందిన ఒక యువకుడు అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు వివరాల్లోకి వెళితే తుజల్ పూర్ గ్రామానికి చెందిన గాలి రమేష్ కు ఇద్దరు కుమారులు చిన్న కుమారు గాలి శివప్రసాద్ (22) డిజె సౌండ్ నడిపించుకుంటూ ఉపాధి పొందుతున్నారు డీజే సౌండ్ కు కోసం 3,15000 రూపాయలు అప్పు చేశారని అప్పు తీర్చలేక మనస్తాపంతో ఆదివారం సాయంత్రం పౌల్ట్రీ ఫామ్ షెడ్ లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని తండ్రి ఫిర్యాదు మనకు కేసు నమోదు చేశామని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై లింగం తెలిపారు .

# ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం

- శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న




**వెల్దుర్తి సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** వెల్దుర్తి ఉమ్మడి మండలంలోని ప్రతీ గ్రామానికి క్వాలిటీ సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్,ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించామని, తద్వారా గ్రామానికి అంతటా నాణ్యమైన విత్తనాలు అందిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న అన్నారు. క్షేత్ర స్థాయిలో వరి పంట ను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ,వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్.లక్మి ప్రసన్న, వ్యవసాయ పంటల ను పరిశీలించి తగిన సలహాలు సూచనలు రైతులకు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్.లక్మి ప్రసన, ఎం ఏ ఓ. ఝాన్సీ (ఎల్దుర్తి ), రజిత (మాసాయిపేట) తో కలిసి సోమవారం ఎల్దుర్తి, మాసాయిపేట, గ్రామాలలో పర్యటించి యూనివర్సిటీ ద్వారా విత్తనాలు అందించి ఈ కార్యక్రమంలో సాగుచేస్తున్న ఏం టి యు 1010 రకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణయ్య, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పోషకాల ఆహార వారోత్సవాలు



**పెద్దశంకరంపేట సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణ లక్ష్యంగా పోషణ అభియాన్ పేరిట మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ అల్లాదుర్గ్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మలత అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్య స్థితిపై తీసుకోవాల్సిన ఆహారం చిన్నారుల ఆరోగ్య పరిస్థితిలపై సమావేశం నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ ప్రభుత్వం కృషి చేస్తుందని సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకెళ్తుందని ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం ప్రతిఏటా సెప్టెంబర్ మాసంలో పోషణ అభియాన్ మాసాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ సందర్భంగా పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు తల్లిపాల విశిష్టత గురించి తెలిపారు..ఈ కార్యక్రమం లో వైద్యాధికారి శరిపొద్దీన్, పీడియాట్రిస్ట్ విద్య, డాక్టర్ కవిత , డాక్టర్ సునీల్, సూపర్వైజర్ పుష్పలత, ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు..



# సంగారెడ్డి రాజీవ్ పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు

- **టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**
- **టీజీఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి పనులకు జగ్గారెడ్డి దంపతులు రాజీవ్ పార్క్ ను పరిశీలించారు. అనంతరం కన్సల్టెన్సీ, డిజైన్ అండ్ ఆర్కిటెక్ట్ ప్రతినిధులతో కలిసి రాజీవ్ పార్క్ ను మొత్తం తిరిగి ప్రస్తుత పరిస్థితులను పరిశీలించి రాజీవ్ పార్క్ అభివృద్ధికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని జగ్గారెడ్డి దంపతులు సూచించారు. డిజైన్ అండ్ ఆర్కి టెక్ట్, కన్సల్టేషన్ ప్రతినిధులతో రాజీవ్ పార్క్ ను విజిట్ చేసిన జగ్గారెడ్డి , నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ..రాజీవ్ పార్క్ అభివృద్ధి కి 3 కోట్లు మంజూరు అయ్యాయి. 2004 ఎమ్మెల్యే అయిన తర్వాత 2005 లో బొబ్బిలి కుంట కు ఆనుకుని ఉన్న స్థలం లో రాజీవ్ పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ల హయాం లో పనులు జరిగి పూర్తయ్యాయి. సమైక్య రాష్ట్రం లో పదేళ్ల పాటు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ పార్క్ లో మ్యూజికల్ ఫౌంటేన్, చిల్డ్రన్ పార్క్, ప్లే ఏరియా ఏర్పాటు చేశాను. 2014 నుండి 2018 వరకు పార్క్ కుంటుబడి పోయింది. చాలా మంది ఈ విషయం లో కాంప్లైంట్ చేసినప్పటికీ, ప్రభుత్వం మనది కాదు, ఎమ్మెల్యే గా లేను కాబట్టి ఏమి చేయలేక పోయాను. నేను మొన్న ఎన్నికల్లో ఓడిపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి నిధులు తీసుకు వస్తున్న నియోజకవర్గం లో పనులు జరగడం కోసం ప్రోటోకాల్ ఉండాలి. అందుకే నిర్మల కు కార్పొరేషన్ పదవి ఇస్తున్నా అని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారు. ఈమధ్య కాలంలో మున్సిపల్ అడ్మినిస్టేషన్ డైరెక్టర్ అండ్ కమిషనర్ శ్రీదేవిని కలిశాను. ఆమెకు రాజీవ్ పార్క్ కోసం 15 కోట్ల రూపాయల ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.. ఆమె అత్యవసర పనులు కోసం 3 కోట్లు ఇస్తా అనడం తో అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. 3 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. 3 కోట్ల తో ఏ ఏ పనులు చేయాలో కన్సల్టెంట్, అర్చిటెక్ట్ ప్రతినిధులకు జగ్గారెడ్డి సూచించారు. పార్క్ లో పెరిగిన గడ్డి నీ తొలగించి లాండ్ స్కేప్ చేయండి. ఉన్న చెట్ల ను తొలగించకుండా పనులు జరగాలి.

## అత్యాధునిక వసతుల కల్పనకు ప్రణాళికలు



కొత్త గ్రాస్, చిల్డ్రన్ పార్క్, లేటెస్ట్ గా ఏమి చేయొచ్చో చూడండి. కింద టైల్స్ కాకుండా, మందం ఉన్న తాండూర్ బండలు వేయండి. షో కోసం కాకుండా మన్నిక ఉండాలనీ సూచించారు. లైటింగ్ కూడా షో కోసం కాకుండా మన్నికైన వాం లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పార్క్ లో ఎక్కువ వెలుతురు ఉండేలా హై మాస్ట్ లైట్స్, దగ్గర దగ్గర గా లైటింగ్ ఏర్పాటు చేయాలి. ఓల్టేజ్ ఎక్కువ గా ఉన్న లైట్స్ వాడండి. వర్షం నీరు పార్క్ లో నిలవకుండా ఉండాలి, వెంట వెంటనే బయటకు వెళ్ళాలి. చిల్డ్రన్ పార్క్ లో ఒక ఫీట్ మేర ఫైన్ సాండ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంట్రెన్స్ లో రౌండ్ ఫౌంటేన్ ఉండాలి, అవి కూడా మన్నిక అయినవి , మంచి లేటెస్ట్ లైటింగ్ తో ఏర్పాటు చేయాలి. మ్యూజికల్ ఫౌంటెన్ సైతం ఇప్పుడున్న లేటెస్ట్ డిజైన్ తో ఏర్పాటు చేయండి. జెంట్స్, లేడీస్ కు సెపరేట్ గా 6 వాష్ రూం లు ఏర్పాటు చేయండి. రాజీవ్ పార్క్ చుట్టూ పది ఫీట్ల మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. పార్క్ కు కొత్త ఆర్చ్ ఏర్పాటు చేయండి. కొత్త జిమ్ పరికరాలు ఏర్పాటు చేయండి, జిమ్ ఏర్పాటు చేసే దగ్గ ర పర్మినెంట్ ఫ్లోర్ ఏర్పాటు చేయాలి. రాజీవ్ పార్క్ వాచ్మెన్ రూం ఏర్పాటు చేయాలన్నారు. పార్క్ లో సేద తీరేందుకు లేటెస్ట్ స్టోన్ బెంచ్ ఏర్పాటు చేయండి. కొత్తగా 160 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాల నీ ఎలక్ట్రిసిటీ అధికారులకు సూచించారు. అక్టోబర్ నెలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన వుంటుంది. ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తాం, అక్టోబర్ 25 లో గా పనులు పూర్తి కావాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పొద్దున, రాత్రి రెండు పూటలా పనులు జరగాలి. ముఖ్యమంత్రి తో పాటు మంత్రి దామోదర్, ఇంచార్జ్ మంత్రి వివేక్ లు హాజరవుతారు. సంగారెడ్డి ప్రజలకు రాజీవ్ పార్క్ అందుబాటు లో లేక, సరైన సౌకర్యాలు లేక పది సంవత్సరాలు దాటి పోయింది. ప్రజలకు అన్ని సౌకర్యాలతో రాజీవ్ పార్క్ అందు బాటులో కి రావాలి. పిల్లలు ఎంజాయ్ చేసేలా ఫౌంటేన్ ఉండాలి, సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఫౌంటేన్ లు వర్క్ మోడ్ లో ఉండాలి. పాత మ్యూజికల్ ఫౌంటెన్ స్థానం లో మొత్తం కొత్త గా ఏర్పాటు చేయాలని, పిల్లల కోసం కొత్త గా మ్యాజిక్ పౌంటెన్ ఏర్పాటు చేయాలని కన్సల్టెంట్ ప్రతినిధుల కు సూచించారు. ఈనెల 30 న అర్చిటెక్ట్స్ డిజైన్ ఫైనల్ చేసేందుకు హైదరాబాద్ లో కన్సల్టెంట్ ఆఫీస్ లో సమావేశం కావాలని మరి ఈ సమావేశంలో అభివృద్ధి పనులకు సంబంధించిన పనులపై చర్చ జరుగుతుందని జగ్గారెడ్డి తెలియజేశారు.



# ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలి




- **సియా ఈ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ ను తక్షణమే సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చెయ్యాలని, ఎంఆర్ఐ సాధన సమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ముందు సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ను తక్షణమే సంగారెడ్డి కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాసుపత్రి ముందు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మారై సాధన సమితి జిల్లా కన్వీనర్ ఎం ఏ రెహమాన్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రోజుకు 1800 నుండి 2000 వరకు జిల్లా నలుమూలల నుండి, ఇతర జిల్లాల నుండి కూడా సంగారెడ్డి కేంద్ర ఆస్పత్రికి రోగులు వస్తుంటారు అలా వచ్చిన వారిలో వందల సంఖ్యలో ఆస్పత్రిలో అడ్మిట్ అవుతారు అలా అడ్మిట్ అయిన వారిలో, అవుట్ పేషెంట్లలో పదుల సంఖ్యలో ఎమ్మారై స్కానింగ్ అవసరం ఉంటుంది జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మారై స్కానింగ్ లేకపోవడం వలన అవసరమున్నవారు ప్రైవేటు స్కానింగ్ సెంటర్ కు వెళ్లాల్సి వస్తుంది ఒక్కో స్కానింగ్ కి 6000 నుండి 15 వేల వరకు పైగా స్కానింగ్ ఖర్చు రావడం వల్ల పేద మధ్య తరగతి ప్రజలు తీయించుకోలేని పరిస్థితి వారు ఆ రోగంతో బాధపడుతూ అప్పుల పాలవుతున్నారు కొంతమంది ప్రభుత్వ డాక్టర్లకు ప్రైవేట్ హాస్పిటల్స్ ఉండడం వలన కచ్చితంగా టెస్లా లేదా శ్రీనివాస మరియు ఇతర స్కానింగ్ సెంటర్ లోనే తీయించాలి స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ఇచ్చే కమిషన్ల కొరకు వారు చెప్పిన స్కానింగ్ సెంటర్ లోనే స్కాన్ చేయించాలని రోగులపై ఒత్తిడి చేస్తున్నారు ప్రైవేట్ ఆస్పత్రులు మరియు స్కానింగ్ సెంటర్లు ధనమే ధ్యేయంగా పెట్టుకొని పేద మధ్య తరగతి ప్రజలను పట్టిపీడిస్తున్నారు. కావున ప్రభుత్వం, వైద్యశాఖ అధికారులు పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మారై స్కానింగ్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ ను తక్షణమే స్కానింగ్ యంత్రం సాధన సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో సాధన సమితి కో కన్వీనర్లు ఎల్ వేణుగోపాల్, మహబూబ్ ఖాన్, జి మల్లయ్య, వెంకటరాజ్యం ఆర్ లక్ష్మి, పోతురాజు పవన్, కాశీనాథ, రవి తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, డి.ఆర్.ఓ పద్మజా రాణి కలిసి అర్జీదారుల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను పరిష్కరించడంలో ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు

# నేటి నుండి కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





**గుమ్మడిదల సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుండి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్తలు నరసింహాచార్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా పండుగకు ముందు స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపాపాత్రులవుతున్నారు.

**ఆలయ ప్రత్యేకత :** సాధారణంగా అన్ని ఆలయాలను శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంగా పిలువబడుతాయి. కానీ గుమ్మడిదలలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంగా నామకరణం చేశారు. ఈ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తన భార్యలు శ్రీదేవి, భూదేవిలతో కలిసి కళ్యాణం చేసుకుని ఉన్నందున కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంగా పిలవబడుతుంది.

**పూజా కార్యక్రమం వివరాలు :** శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఆరు రోజులపాటు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపారు. 23 నాడు బ్రహ్మోత్సవాలు ప్రారంభోత్సవం, 24 ద్వజారోహణము, శేశవాన సేవలో స్వామివారి ఊరేగింపు, 25న అభిషేకము, గజవాహన సేవలో గ్రామంలో ఊరేగింపు, 26న గ్రామంలో కళ్యాణోత్సవము హనుమంత వాహన సేవలో స్వామివారి ఊరేగింపు, 27న సదాస్యము, గరుడవాహన సేవలో స్వామివారి ఊరేగింపు, 28న పూర్ణాహుతితోపాటు అశ్వవాహన సేవలో స్వామివారి ఊరేగింపు ఉంటుంది. కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిత్యం సేవలో స్వామివారిని తీసుకురావడం జరుగుతుందని భక్తులు ఇంటి నుంచి మంగళ హారతితో స్వాగతం పలికి స్వామి వారి కృప పొందగలరని ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి కోరారు.

## కేతకీ ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం



**ఝురాసంగం సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. సోమవారం అలయ అర్చకులు అమ్మవారిని పాడ్యమి తిథిలో పసుపురంగు చీర,రంగురంగుల పూలతో అలంకరించారు. అమ్మవారు భక్తులచే మంగ గౌరీ దేవీగా పూజలందుకున్నారు. ఆలయ అర్చకులు ప్రాత:కాలంలో అమ్మ వారకి అభిషేకం నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజతో మొదలు పెట్టి చతుష్షి సహిత ఆవరణార్చనలు చేసి భక్తులచే లలితా హోమం చేయించారు. అనంతరం తీర్థ ప్రాసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శివరుద్రప్ప, పాలక మండలి చైర్మెన్ చంద్రశేఖర్, స్థానిక ఎస్ఐ పాటీల్ క్రాంతి కుమార్,మండల కాంగ్రేస్ పార్టి అధ్యక్షులు హన్మంత్ రావు పాటీల్, మేదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్,పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# జగన్మాత లీలా వైభవ సంకేతాలు

ప్రముఖ ప్రవచన కర్త శ్రీ చౌడూరి నరసింహా రావు



దేవి శరన్నవరాత్రులలో ఆ జగన్మాత నవ విధ కళలతో మిళితమైన వైవిధ్యభరితమైన రీతిలో ఈ విశేషమైన పుణ్య దినాల్లో ప్రత్యేక పూజలు అందుకుంటుందని ప్రముఖ ప్రవచన కర్త శ్రీ చౌడూరి నరసింహా రావు అన్నారు. ఆ జగన్మాత శైలపుత్రిగా, బ్రహ్మచారిణిగా, చంద్రఘంటగా, కుష్మాండగా, స్కందమాతగా, కాత్యాయనిగా, కాళరాత్రిగా, మహా గౌరీగా, సిద్ధిరాత్రిగా ఇలా నవ అవతారాల్లో, నవ అలంకారాల్లో సర్వాలంకార శోభితురాలై అశేష భక్తులతో విశేషమైన పూజలు అందుకుంటుందని, ఆ దేవి లీలా వైభవానికి ఈ శరన్నవరాత్రులు ప్రత్యక్ష సంకేతాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఏ ఏడాదికా ఏడాది రిందా రెసిడెన్సి లో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయని శ్రీ చౌడూరి నరసింహా రావు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశ్వావసు నాము దేవి శరన్నవరాత్రులు ప్రారంభం సందర్భంగా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి సోమవారం నాడు హైదరాబాద్ సమతాపురి కాలనీలోని రిందా గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ లో రిందా రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ఆయన ప్రసంగించారు. తొలుత రిందా అసోసియేషన్ సభ్యులు నాలుగు కుటుంబాల వారు అమ్మవారి తొలిరోజు పూజలు చేశారు. పురోహితుడు శివ స్వామి వారి చేత శాస్త్రోక్తముగా పూజ జరిపించారు. రిందా రెసిడెన్సీ వాసులు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తొలిరోజు అమ్మవారి పూజ లో భక్తి శ్రద్ధలతో పాల్గొని అర్చించారు. ఇంకా అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, సభ్యులు, మహిళా వలంటీర్లు అందరూ విశేష సంఖ్యలో అమ్మవారి తొలిరోజు పూజలో పాల్గొన్నారు.అనంతరం అందరికీ ప్రసాద వితరణ జరిగింది. తొమ్మిది రోజులపాటు రిందా రెసిడెన్సీలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని, ఈ సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**అమీన్ పూర్, సెప్టెంబర్ 22 (సిరిన్యూస్) :** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ అసలే సోమవారం, ఆపై శరణ్నవరాత్రులు, మొదటిరోజు కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారని, ఉదయం నుండే ఆలయ అర్చకులు అమ్మవారిని పాడ్యమి తిథిలో పసుపు రంగు చీర, వివిధ రకాలైన ఆభరణాలతో,రంగురంగు పూలతో ప్రత్యేకంగ అలంకరించారు, అమ్మవారు భక్తులకు మొదటి రోజు బాలాత్రిపుర సుందరిగ పూజలు అందుకున్నారు, ఉదయం విఘ్నేశ్వర పూజతో మొదలుపెట్టి శివునికి ప్రత్యేక అభిషేకాలు, బిల్వఅర్చనలతో పూజలు జరిపారు, నవరాత్రుల్లో భాగంగా ఈ సంవత్సరం మొదటిరోజు 100 మంది మహిళలతో ప్రత్యేక కుంకుమార్చన పూజలు గావించామని, పదిమంది పుణ్య దంపతులతో అమ్మవారికి ప్రత్యేక హోమం, పూజలు నిర్వహించామని తెలిపారు, ఆలయానికి వచ్చే భక్తులకు విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ ఆధ్వర్యంలో సుమారు 2000 మంది భక్తులకు



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, నవరాత్రుల్లో భాగంగా ఈ 11 రోజుల్లో ఒక్కో రోజు ఒక్క అలంకరణలతో ఒక్కో రకమైన తీర్థ ప్రసాదాలతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులతో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, కమిటీ పాలకవర్గం ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, మాజీ చైర్మన్ ఏనుగు నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బొల్లారంలో ఉత్తరాది ప్రజల కలశ యాత్ర



**గుమ్మడిదల, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే కలశ యాత్రను సోమవారం నిర్వహించారు. బొల్లారం అంటేనే మినీ ఇండియాగా గుర్తింపు అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ పరిశ్రమలలో ఉపాధి కోసం నివసిస్తున్నారు. అందులో భాగంగా ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు జరుగుకునే కలుష పూజను నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్తరాదికి చెందిన మహిళలు కలశాలను తలపై ధరించి మున్సిపల్ వీధులలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక దుర్గామాత ఆలయంలో అమ్మవారిని పవిత్ర జలాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారితోపాటు దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉత్తరాది ప్రజల ఆచార సాంప్రదాయాలను ప్రతి ఏటా కొనసాగిస్తూ సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. శక్తి స్వరూపిణి దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కలశ యాత్రలో పాల్గొన్న మహిళలకు శరన్నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ , దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు దీననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, జె.జె సింగ్, విజయ్, కార్మిక నాయకులు లఖన్, ఉద్యానంద్, తివారి , హరేరామ్ యాదవ్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లు



- ఎమ్మెల్యే జీఎంఆర్
- జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష

**పటాన్ చెరు, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధి లోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 29న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకీ చెరువు, తిమ్మక్క చెరువు, రామచంద్రాపురం డివిజన్ పరిధి లోని రాయ సముద్రం, తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణ వేణి, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

- సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**అమీన్ పూర్, సెప్టెంబర్ 22 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ గ్రామం సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానందం 5 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ పటేల్ గూడ గ్రామ పరిధిలో పెరుగుతున్న జనాభ, నూతనంగా ఏర్పడుతున్న కాలనీలు, ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి ప్రతీకగ పటేల్ గూడ గ్రామాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు.

# అంగన్వాడీ భవనానికి భూమి పూజ

- వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి



**అల్లాదుర్గ్ సెప్టెంబర్ 22 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి అంగన్వాడి భవనానికి వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి భూమి పూజ చేశారు. ఈ భవనానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులు మంజూరు చేశారు. తారు రోడ్డు, కల్వట్ల , పంచాయతీరాజ్ శాఖ డిప్టి ప్రభాకర్, ఏ ఈ రమేష్ వాళ్లతో కలిసి ఈ కల్వట్లను తొందరగా రిపేర్ చేయాలని లక్ష్మి శేషారెడ్డి వారికి తెలియజేశారు. రాంపూర్ గ్రామానికి నిధులు మంజూరు చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహకీ రాంపూర్ గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంగన్వాడి ఉపాధ్యాయురాలు ప్రమీల, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు బేతయ్య, కే సంజీవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి సాయిలు, కే, యాదయ్య, కే శ్రీను, నీ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం మాణిక్యం జన్మదిన సందర్భంగా

# అన్నదానం, పండ్ల పంపిణీ




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** అన్నం పరబ్రహ్మ స్వరూపం, దేవుడు అందరినీ ఒకేలాగా పుట్టించలేదు కానీ ఆకలిని మాత్రం ఒకే విధంగా పుట్టించాడు. ఆకలి అన్నవారికి మనం పట్టెడన్నం పెడదాము, వారి అలసిన కన్నుల్లో ఆనందాన్ని చూద్దాం అంటూ, పట్నం మాణిక్యం ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం చేస్తూనే ఉంది. సోమవారం పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా జన్మదిన సందర్భంగా సంగారెడ్డి పట్టణం ప్రభుత్వాసుపత్రిలోని వందలాది మందికి అన్నదానం, పండ్ల పంపిణీ చేసి తమ ప్రియతమ నాయకునికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి నియోజకవర్గం పిఎంకె యువసేన నాయకులు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, పిఎంకె యువసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మూలమలుపులు కావవి



**అందోల్ సెప్టెంబర్ 22 (సిరిన్యూస్) :** ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యపు మత్తులో నిద్రిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్న వైనం ఇది. సంగారెడ్డి టూ. నాందేడ్ అకోలా జాతీయ రహదారి 161 లో గల రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు మొలిసి మృతి గుహరాలుగా మారాయి. సంగారెడ్డి జిల్లా జోగిపేట మండల పరిధిలో అన్నా సాగర్ గ్రామపంచాయతీ పరిధిలో చెరువు కట్టపై మూల వలపుల్లో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న పట్టించుకునే వారే కరువయ్యారని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలను సూచించే సూచిక బోర్డులు కనిపించడం లేదు. రోడ్డుకు ఇరువేక్కల చెట్లు పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దారిని కప్పేస్తున్నాయి. దీంతో రహదారి ఇరుకుగా మారి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇకనైనా రోడ్లు భవన శాఖ అధికారులు నిర్లక్ష్యపు నిద్రను వీడి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఇరువక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని వాహనదారులు ప్రజలు యువజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యేకు వినతి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు నిమిత్తం హెచ్ డి ఎస్ హాస్పిటల్ డివలప్మెంట్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు లో సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా. విజయ్ శంకర్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ భీమ్ రావు పాటిల్ కలసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తక్షణమే స్పందించి జనరేటర్ ఏర్పాటు కు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తక్షమే సమస్య పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే కు ఆసుపర్డెంట్, ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

# మాకు న్యాయం చేయండి



- రోడ్డు విస్తరణ భూములిచ్చాం
- సాగుకోసం పాత రోడ్డు స్థలాన్ని ఇవ్వండి
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అప్పాజీ పల్లి రైతులు

**కొల్చారం సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లేందుకు వేసిన 765 జాతీయ రహదారి నిర్మాణానికి మా స్వంత పట్టభూములు కోల్పోయమని దీనికి గాను పాత రోడ్డు భూమిని కేటాయిస్తే సాగుచేసుకొని జీవనం గడుపుతామని జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి లో అప్పాజీ పల్లి గ్రామ రైతులు సోమవారం నాడు సోమవారం నాడు ఆ గ్రామ మాజీ సర్పంచ్ రజిని వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో పిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మా యొక్క పట్టాభూమిని రోడ్డు విస్తరణలో భాగంగా ఇచ్చినందుకు పాత రోడ్డును మాకు వ్యవసాయము చేసుకొనుటకు గతంలో ప్రభుత్వ అధికారులు హామి ఇవ్వడం జరిగిందన్నారు. అప్పాజిపల్లి గ్రామస్థులం మా యొక్క స్వంత పట్టా వ్యవసాయ భూమి కొల్చారం గ్రామ శివారులో గల సర్వే నెం. 908, 901, 906,905 & 904 లలోని పట్టా భూమిని రోడ్డు విస్తరణలో భాగంగ మేము ప్రభుత్వానికి ఇచ్చాము. భూమిని మేము రోడ్డుకు ఇచ్చిన సమయంలో గత ప్రభుత్వ ఎమ్మెల్యే మధన్ రెడ్డి , జాయింట్ కలెక్టర్, అర్డీఓ నర్సాపూర్ మరియు స్థానిక కొల్చారం తహసీల్దార్ లు వచ్చి మేము ఇచ్చిన భూమికి బదులుగా పాత రోడ్డులో గల భూమి మాకు ఇచ్చుటకు ఒప్పుకొని అధికారులు హామి ఇవ్వడం జరిగింది. అధికారుల హామీ మేరకు ఇట్టి భూమిని మేము సాగుచేసుకొనుచున్నాము. కాని తేది: 02.09.2025 నాడు కొల్చారం తహసిల్దార్ కార్యాలయానికి చెందిన కొందరు అధికారులు వచ్చి ఇది ప్రభుత్వ భూమి అని ఖడీలు పాతడానికి ప్రయత్నించారు. కావున తమరితో మరోసారి విజ్ఞప్తి చేయడమేమనగా మాకు గతంలో నాయకులు మరియు అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఇట్టి భూమిని సాగు చేసుకొనుటకు అధికారులకు అదేశాలు జారీచేసి న్యాయం చేయగలరని కోరుతున్నాం గతంలో కూడా మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నిర్మాణము కొరకు "25 గుంటల" పట్టా భూమిని సైతం ఉచితముగా ఇవ్వడం జరిగిందన్నారు. పిర్యాదు చేసిన అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ నాయని సునీత వెంకట్ గౌడ్,రైతులు కన్నీబోయిన రామాంజం, కన్నీబోయిన నర్సింలు, యాదయ్య, పోచయ్య ,సురేష్ ,లచ్చయ్య, కన్నీబోయిన యాదయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- వివిధ సమస్యలపై 65 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్





**మెదక్ సెప్టెంబర్ 22 (సిరిన్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు,జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వివిధ శాఖల అధికారులు పిర్యాదుదారులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ భవనానికి మోక్షం మెన్నడో

- 8 ఏళ్లుగా పూర్తికాని భవనం
- నిధులు లేవని సాకుతో నిలిచిన నిర్మాణాలు
- భవనం లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

**చేగుంట సెప్టెంబర్ 22 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కసన్ పల్లి గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కాకపోవడంతో, నిధుల కరువుతో అసంపూర్తిగా నిలిచిపోయింది., ప్రజా ప్రతినిధులు,అధికారుల నిర్లక్ష్యం,తో 8 సంవత్సరాలు పూర్తయిన, నేటికీ భవనం పూర్తి కావడం లేదు, నిధులు సరిపోవడం లేదని సాకుతో నిర్మాణాలు మధ్యలోనే వదిలివేసిన, అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదుఅని, ఆసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనానికి మోక్షం ఎన్నడు లభిస్తుందని ఆయా గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది ఎదురుచూస్తున్నారు, 2015 లో అప్పటి ప్రభుత్వం 16 లక్షలు నిధులు మంజూరు చేసింది, కానీ భవనం పూర్తి కాలేదు, కాంట్రాక్టర్ నిధులు సరిపోడం లేదని సాకుతో మధ్యలోనే వదిలివేయడం జరిగింది అని గ్రామస్తులు ఆవేద వ్యక్తం చేశారు, ప్రత్యేక గ్రామపంచాయ తీగా 20 సంవత్సరాలు దాటినా,పంచాయతీకి సొంత భవనం లేక,గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ సమావేశం నిర్వహించేందుకు స్థలం లేక, అంగన్వాడి భవనం,బస్టాండ్లో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ కార్యక్రమాలు కూడా రోడ్డు పైనే నిర్వహించాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవను అసంపూర్తిగా ఉండటంతో, చుట్టుపక్కల ఉన్న రైతులు బర్లను ఆవులను, కట్టేస్తున్నారు, పక్కనే ఉన్న వడ్రంగి వారుతమ కట్టెలను అందులోనే వేసుకుంటూన్నరు,ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు, నాయకులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు..



